కార్మిక హక్కుల ఉల్లంఘనపై సమరశీల పోరాటం

విశాలాంధ్ర - విశాఖ : జీవీఎంసీ ఎదురుగా వైఎస్సార్ పార్క్ వద్ద బట్టల వర్తకులు, ఆటో డ్రైవర్స్ ఆధ్వర్యంలో ఎఐటియుసి 103వ వార్షికోత్సవ పతాకా విష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దే శించి ఆయన మాట్లాడుతూ 103 సంవ త్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన మొట మొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. ఆనాడు బ్రిటీషు సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా కార్మికులందరినీ ఒక తాటి మీదకి తీసుకువచ్చి పోరాటం నిర్వ హించిందని అన్నారు. ఎందరో మహాను భావులు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించడం జరిగిందని తెలిపారు. దేశ సంపద మొత్తాన్ని బీజేపీ ప్రభుత్వం ఆదానీ, అంబానీ లాంటి వ్యక్తులకి కట్టబెట్టడాని ఏఐటియుసి తీవ్రంగా వ్యతి రేకిస్తుందని తెలియ జేశారు. రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు కొనసాగి స్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, చిల్లర వ్యాపారుస్తుల సంఘం అధ్యక్షులు ఎస్కే రెహమాన్ ప్రసంగిస్తూ చిల్లర వ్యాపా రస్తులకి హకర్ జోన్స్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్స్ ఇచ్చి ఆదుకోవాలని, డిమాండ్ చేశారు . అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ఒక శాసనాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు. రానున్న కాలంలో ఉద్యమాల ద్వారా బుద్ధి చెబుతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్మథరావు, సింహాద్రి, వేంపల్లి రాము, నాయనా శ్రీను, రాజు పాల్గొన్నారు.

విశాఖ : ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించు కున్న కార్మిక చట్టాలను హరిం చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్ని స్తోందని, హక్కుల ఉల్లంఘనపై సమరశీల పోరా టాలకు కార్మికవర్గం సన్నద్ధం కావాలని విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి సిహెచ్ మసేన్ పిలుపు నిచ్చారు. ఏఐటీయూసీ 103 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూనియన్ కార్యాలయంలో ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధి కారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రపంచీ కరణ విధానం అమలులో భాగంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటుపరం చేస్తోందని విమ ర్శించారు. లాభాల బాటలో ఉన్న పరిశ్ర మలను ఆదాని, అంబానీ కుటు ంబాలకు అప్ప జెప్పేందుకు ప్రయత్నాలు చేస్తు న్నా రని, ఇప్పటికే విమానా శ్రయాలను, పోర్టు లను, బిఎస్ఎన్ ఎల్, ఇస్రో వంటి ప్రధాన రంగాలను ప్రైవేటు పరం చేస్తు న్నారని ఆరోపించారు. మసేన్ కార్మిక వర్గానికి అందిస్తున్న సేవలను కొని యాడు తూ కార్మిక సంఘం నేతలు మసేన్‌ను శాలు వతో ఘనంగా సన్మానించారు. ఈ యూ నియన్ సీనియర్ ఉపాధ్యక్షుడు ఆర్.రమణ బాబు, యు.పోతన్న, కార్యదర్శి పి.ఎ.బాబు, సీహెచ్ సత్తిరాజులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

పొట్టి శ్రీరాములకు ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున కొని యాడారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ముందుగా మాహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి అమర జీవి పొట్టి శ్రీరాములు, తెలుగు తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు రెండు నెలల పాటు ఉపవాస దీక్ష చేయగా, కేంద్ర ప్రభుత్వం భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను విభజించిందన్నారు. ఆయన చేసిన త్యాగం వలన రాష్ట్రం ఏర్పడిందన్నారు. నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం సాధించేందుకు 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగానికి పూనుకున్న ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర మట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో శ్రీ పొట్టి శ్రీరాములు చూపిన అంకితభావం, దృఢ సంకల్పం ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని ఉద్బో ధించారు. శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ ఆనాడు భాషా ప్రయుక్త రాష్ట్ర సాధనకై ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెగువను ఎల్లప్పుడూ అందరూ స్మరించుకోవాలని అన్నారు. తెలుగు వాళ్ళ అవమానాలు తొలగిం చడానికి ఆయన చేసిన త్యాగం ఎంతో విలువైనదని తెలిపారు. నగర పోలీసు కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్ మాట్లా డుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ఏర్పాటైన ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో సహజ నదులు, వనరులు కలిగి ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే మొట్ట మొదటి స్థానంలో నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వ నాథన్ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరా ములు ఆమరణ దీక్ష వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని, ఆయన త్యాగాలను మరువ లేనివన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, డీసీపీ సుమిత్ సునీల్ గరుడ్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఫుడ్ కమీషన్ మెంబర్ బి.కాంతారావు, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, డిసిఎమ్ఎస్ చైర్ పర్సన్ పల్లా చినతల్లి, కార్పోరేషన్ల చైర్మన్‌లు కోలా గురువులు, పిల్లా సుజాత, కె.రమాదేవి, జిల్లా అధి కారులు, అధిక సంఖ్యలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాల స్ఫూర్తితో జిల్లాని తద్వారా రాష్ట్రాన్ని ముందంజలో నిల పటానికి మనమందరం పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని కలేకరేట్ ఆవరణలో కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ గావిం ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ, సబ్ కలెక్టర్ వి. అభిషేక్, ట్రైకార్ చైర్మన్, ఎస్. బుల్లిబాబు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చిరస్మర ణీయులని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఆరేపు గుప్తా అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో (దిమిలి రోడ్) మార్కెట్ సెంటర్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని తెలిపారు. తెలుగు వారంతా ఒక్కటిగా ఉండాలన్న సంకల్పంతో అమరజీవి ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది,ఆర్యవైశ్య సంఘం పెద్దలు రంగా పెద్ద సభ్యులు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాధ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : నగర మేయర్

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ గడప గడప మన ప్రభుత్వం జరిగింది. కార్యక్రమంలో ఐత లక్ష్మి బండి పెద్దింటమ్మ నిరుపేదలకు ఇచ్చిన మాట ప్రకారం తన సొంత నిధుల నుండి పెన్షన్లు ఇద్దరికీ 5000 రూపాయలు పెట్రోల్ బంకు దగ్గర విశాఖ నగర మేయర్ శ్రీమతి గొలగాని హరి వెంకట కుమారి డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు లబ్ధిదారులకు అందజేశారు. పిదప పెట్రోల్ బంకు దగ్గర ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారం భించారు. కార్యక్రమంలో 91వ అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ అధ్యక్షులు జి.అప్పల స్వామి, గేదెల మురళీకృష్ణ, దేరెడ్ల సత్య నారాయణ రెడ్డి, బండారు శ్రీనివాసరావు, బురెడ్డి గోపి, సురేష్, ఉండ్రాళ్ల ప్రకాష్, రాజస్థాన్ రాజు, శివాజీ, హరి, కామేష్, సాలాపు రమణ,ఆర్పీలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు. శివాజీ, బి.గోపి, హరికా, ఉండ్రాళ్ల ప్రకాష్ రావు, నాగూర్ రాజస్థాన్ రాజు, సురేష్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆర్పీలు మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ముత్తంశెట్టి



విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలంలో చందక ఆనందపురం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ఆర్‌బికే హెల్త్ సెంటర్ సచివాలయాలను శాసనసభ్యులు ముత్తం శెట్టిశ్రీనివాసరావు ప్రారంభించారు. ముందుగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి సుమాంజలి ఘటించారు. ఆనందపురం మండలం చందక పంచాయతీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిదులు రూ 17.50 లక్షలతో విలేజ్ క్లీనిక్, భవనం నిర్మాణంకి రూ.21 లక్షలు నిధులతో రైతు భరోసా కేంద్రం నిర్మాణంకి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆనందపురం పంచాయతీలో పంచాయతీ రాజ్‌శాఖ నిధులు 25 లక్షలు రూపాయలతో సచివాలయ భవనం ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి నాటి యాత్రలో రైతన్నల కష్టాలు విని రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తే నేడు ఆయన కుమారుడు పాదయాత్రలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వనవి కూడా నెరవేర్చుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్తం శెట్టి మహేష్, వైఎస్ఆర్సిపి మండల ప్రెసిడెంట్ బంక సత్యం, ఎంపీపీ శారద ప్రియాంక, జడ్పిటిసి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రావు, సర్పంచులు చందక.లక్ష్మి, బంక శ్రీను, కోన శ్రీనువాసరావు, గండ్రెడ్డి. శ్రీనివాసరావు తాసిల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో లవరాజు, హౌసింగ్ ఏఈ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఏఓబీ నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : సీపీఎం



విశాలాంధ్ర - యలమంచిలి/రాంబిల్లి : మండ లంలో వాడ నర్సాపురం గ్రామం వద్ద నిర్మాణం చేపడుతున్న ఎన్ఎఓబి మెయిన్ గేట్ వద్ద వరుసగా రెండో రోజు కూడా వేల సంఖ్యలో పాల్గొని నేవి నిర్వాసితులు ఆందోళనలు చేపట్టారు. మంగళవారం నాడు రాష్ట్ర సిపిఎం కార్యవర్గ సభ్యులు కె. లోకనాథం పాల్గొని నిర్వాసితులు చేస్తున్న ఆందో ళనలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005లో ఎన్ఎఓబికి 4,800 ఎకరాల భూమి, శారదా, వరహా నదులను,రాంబిల్లి, ఎస్. రాయవరం మండలాలకు సంబంధించి 9 గ్రామాల ప్రజలు త్యాగం చేశారన్నారు. వారికి న్యాయం చేయడంలో ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేసిందని విమర్శించారు. తమకు న్యాయం చేయాలంటూ 2011లో రాంబిల్లి నుండి విశాఖ కలెక్టరేట్ వరకు రెండు రోజుల పాటు వేలాదిమందితో పాదయాత్ర నిర్వహించారని, ఫలితంగా ఆనాటి కలెక్టర్ లవ్అగర్వాల్‌తో నేవి నిర్వాసితులు పలు ఒప్పందాలు కుదుర్చు కున్నప్పటికీ, నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకుని నిర్వాసితులకు న్యాయం చేయకపోతే ప్రజాగ్రహానికి గురి కావాల్సి వస్తుందని లోకనాథం హెచ్చరించారు.

పంట తెగుళ్ల నివారణకు చర్యలు : ఎవో సౌజన్య



విశాలాంధ్ర - యస్. రాయవరం : పంట తెగుళ్ల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి సౌజన్య అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారిణి ఆధ్వర్యంలో వరి పంట పొలాలు పరిశీలించారు. దీంతో దోమలు వృద్ధి చెందుతుందని గుర్తించినట్లు తెలిపారు. గోధుమ వర్ణపు లేదా తెల్లుమచ్చ దోమలు దుబ్బుల అడుగున నీటి మట్టం పై వుండి దుబ్బుల నుండి రసాన్ని పీలుస్తాయని అన్నారు. .పైరు సుదులు సుడులుగా ఎండిపోతున్నాయని అన్నారు. నివారణ తట్టుకొనే రకాలు సాగు చేయాలన్నారు. పొలాన్ని అడపా దడపా ఆరబెట్టాలి. ప్రతి రెండు మీ.లకి 20 సెం.మీల బాటలు వదలి ఇతోఫెన్ ప్రాక్స్ 1.5 మి.లి. లేక ఎసిఫేట్ 1.5 గ్రా. లేక థమోమెథోకామ్ 0.20 గ్రా. లేక బి.పి.యం.సి. 2 మి.లీ లేక మోనోక్రోటోఫాస్ 2.2 మి.లీ , లీటరు నీటికి కలిపి వాడాలి లేదా ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యురాన్ 3 జి గుళికలు పిచికారి చేయాలని సూచించారు.

క్రీడ మైదానాన్ని కాపాడుకోవాలి : పాంగి సూరిబాబు

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు లోగల క్రీడ మైదానాన్ని కాపాడుకోవాలని జిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ పాంగి సూరిబాబు ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అదే క్రీడా మైదానం లో క్రీడాకారులు రాణించి ఉన్నత క్రీడల్లో ఎదిగేరన్నారు ఈస్థలాన్ని ప్రస్తుతం ప్రభుత్వం మెడికల్స్ కాలేజీకి సంబంధించిన భవనాలను ఆ స్థలాన్ని సగం ఆక్రమించి భవనాలు నిర్మిస్తున్నారని ఆయన అన్నారు దీనిపై సంబంధించిన జిల్లా కలెక్టర్కు తెలియపరిచి నాము సంబంధించిన కాంట్రాక్టుకు నిర్మాణ పనులు ఆపేయాలని కలెక్టర్ ఆదేశించినారు అయినా మరల సంబంధించిన కాంట్రాక్టు కలెక్టర్ గారి ఆదేశాలు ధిక్కరించి నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. దీనిపై వెంటనే గిరిజనులు వివిధ సంఘాలు నాయకులు వ్యాయామ ఉపాధ్యాయులు ముందుకు వచ్చి క్రీడ మైదానాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత జిల్లా గిరిజనులు అందరికీ ఉందని ఆయన అన్నారు.

పాలిథిన్ కవర్ల నిషేదంపై ఆటో ప్రచారం

విశాలాంధ్ర - మాకవరపాలెం : పాలిథిన్ కవర్ల వినియోగం వద్దంటూ మాకవరపాలెంలో మంగళవారం జరిగిన వారపు సంతలో మైక్ ప్రచారం నిర్వహించారు. పంచాయతీ అధికారులు దుకాణాల వద్ద కవర్లను వినియోగించొద్దని, సంతకు వచ్చే వారంతా గుడ్డ సంచులను తీసుకురావాలని సూచించారు.

ఘనంగా విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - పరవాడ : సింహాద్రి ఎన్టీపీసీలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను సంస్థ సీజీఎం గిరీష్ చంద్ర చౌక్సే సోమవారం ప్రారం భించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. సంస్థ ఉద్యోగులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా వ్యాస రచన తదితర పోటీ కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అంతకు ముందు సంస్థ అడ్మిన్ భవనం ఎదుట అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో సీజీఎమ్‌లు బి.రామారావు, ఎస్.గోవింద రాజన్, సింహాద్రి వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, యూనియన్ అండ్ అసోసియేషన్ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు. అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పటేల్ సేవలను కొనియాడారు.

మల్కాపురం : హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్లో లో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌ని పాటిస్తున్నారు. మంగళవారం 31 అక్టోబర్ 2022 నుండి 06 నవంబర్ 2022 వరకు "అభివృద్ధి చెందిన దేశం కోసం అవినీతి రహిత భారతదేశం" అనే అంశంపై. మంగళవారం సంస్థ ఉద్యోగులు సమగ్రత ప్రతిజ్ఞ చేయడంతో వారం పాటించడం ప్రారంభమైంది. విశాఖ ఆర్కే బీచ్ వద్ద సంస్థ సీఎండీ హేమంత్ ఖత్రి నిర్వహణలో హెచ్ఎస్ ఎల్.సి అండ్ ఎండి విజిలెన్స్ అవేరనెస్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో "అవగాహన గ్రామ సభ" ఉద్యోగుల కోసం వ్యాసం నినాదాల పోటీలు, క్విజ్, అవినీతి యొక్క దుష్ప్ర భావాలను తెలియజేసే బోర్డులు ఏర్పాటు చేయడం. కాంట్రాక్టర్స్ కొరకు విజిలెన్స్ అవైరనెస్ వీక్‌పై అవగాహనా కార్యక్రమం హెచ్ఎస్ఎల్ స్కూల్ కాలేజ్‌లో పిల్లలకు మరింత అవగాహన కల్పించ దానికి మరియు అప్రమత్తంగా ఉండటానికి వారంలో ఔట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

సాగు భూమలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - నక్కపల్లి : వైజాగ్ చెన్నై ఇండ్రస్టియల్ కారిడార్ ఏర్పాటుకు సాగు భూములకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని మంగళవారం స్థానిక తహశీల్దార్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు వినతి అందజేసారు. ఈ సందర్భంగా ఎం.అప్పలరాజు మా ట్లా దుతూ వైజాగ్ చెన్నై ఇండ్రస్టియల్ కారిడార్ ఏర్పాటుకు రాజ య్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, డిఎల్ పురం, వేంపాడు రెవెన్యూ గ్రామాలలో భూము లకు సేకరి స్తున్నారని, ఇప్పటికే డి.ఫారం భూమలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించారని, సాగు భూములు సర్వే నిర్వహించా, సాగు దార్లును గుర్తిం రం జిరాయితీ భూములతో సమానంగా నష్ట పరిహారం చెల్లించాలన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనాలివ్వాలి

విశాలాంధ్ర - అనంతగిరి : ఆశా వర్కర్లకు వేతనాలు 10 వేల రూపాయలు ప్రచారానికే అని వారికి అందుతుంది 5000 వేల రూపాయలు మాత్రమే. అని సిఐటీయు మండల కార్యదర్శి కిల్లో మోసియా మంగళవారం లంగుపర్తి పీహెచ్సీలో ఆశా వర్కర్లతో సమావేశంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు మాట్లాడుతూ ప్రభుత్వం మాకు 10 వేల రూపాయలు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటు మాకు ఎకౌంట్స్‌లో మాత్రం 5 వేల రూపాయలు లోపెనని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటీయు మండల కార్యదర్శి కిల్లో మోస్య మాట్లాడుతూ ఆశావర్కర్లు కు కనీసం వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం 10 వేల రూపాయలు ఇస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారని ఆశా వర్కర్లకు 5 వేల రూపాయలు లోపే అందుతుందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి 10 వేల రూపాయలు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఏరియా ఆసుపత్రి తనిఖీ

విశాలాంధ్ర - నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిని మంగళ వారం డి సిహెచ్ఎస్ డాక్టర్.శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి గైర్హాజరైన వైద్యులపై మండిపడ్డారు. ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు ఖచ్చితంగా ఆసుపత్రిలోనే ఉండాలని చెప్పారు.

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సమావేశం

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సమావేశం ఉక్కున గరంలో గల ఏఐటీయూసీ కార్యలయంలో మంగళవారం నిర్వహించారు. పోరాట కమిటీ ఛైర్మన్లు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, సి.హెచ్ నర్సింగరావు హాజరై 11 తేదీన విశాఖకు వస్తున్న ప్రధాని పర్యటన సందర్భంగా విశాఖ ఉక్కు 100 శాతం ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు తెలపా లన్నారు. ప్రతి ఇంటిపైన ఆ రోజు నుండి నల్లజెండాలు ఎగుర వేయాలని, ప్రధాని రాకను వ్యతిరేకిస్తూ బైకు ర్యాలీ నిర్వహిస్తూ ఆరోజు ప్లాంట్ బంద్ చేయాలని దీని కొరకు డిపార్ట్ మెంట్‌లో మరియు కాలనీలలో కమిటీలు వేసి నిర్వాసితులను, యువతను కలుపుకొని పెద్దయెత్తున ప్రచారం చేపట్టాలని, ప్లాంట్ ను పూర్తిస్థాయి ఉత్పత్తి తీసే విధంగా నడపాలని, అలాగే మన ఉద్యమానికి మద్దతుగా కలిసి రావాలని రాజకీయ పార్టీలకు వినతిపత్రాలు పోరాట కమిటీ తరఫున అందజేయాలన్న తదితర అంశాలను లను చేర్చి తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో పోరాటకమిటీ ప్రతి నిధులు పాల్గొన్నారు.

గిరిజన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - అరకులోయ : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో జీపిఎస్ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన బోధనేతర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు ఎల్బీ. దయనిది, పి.నందోశెట్టి. సోర్రు మంగళవారం అరకు లోయ సిపిహెచ్ స్కూల్లో పర్యటించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘువర్మకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ పరిధిలో జిల్లా విద్యాశాఖ అధికారి, డిప్యూటీ డిఇఓ, జేఎల్, ఎంఈఓ పోస్టులతో పాటు మొదలకు పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న లాంగ్వేజ్ పండిట్, పీఈటీలను అప్ గ్రేడ్ చేయాలన్నారు. ప్రతి మండలంలో నున్న ఒక ఆశ్రమ బాలుర పాఠశాల, బాలికల పాఠశాలను జూనియర్ కాలేజీ గా అప్గ్రేడ్ చేయాలన్నారు. ఆశ్రమ జీపిఎస్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 2011 స్పెషల్ డిఎస్సీలో నియామకమైన ఉపాధ్యాయులకు టైం స్కేల్ తో కూడిన వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ ఉత్పత్తుల గిడ్డంగి భవనాల పరిశీలన



విశాలాంధ్ర - రావికమతం : నాబార్డ్ ఆర్థిక సహాయంతో విశాఖపట్నం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సౌజన్యంతో కొత్తకోట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ కల్యాణపులోవలోని గ్రామం నందు సుమారు 40 లక్షల రూపా యలు వ్యయంతో నిర్మాణం అవుతున్న వ్యవసాయ ఉత్పత్తుల గిడ్డంగి భవనం పనులకు మంగళవారం డిసిఎంఎస్ డైరెక్టర్ కొత్తకోట కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు గుమ్మడి సత్యదేవ బ్యాంక్ సీఈవో గుర్రాల రఘు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ భవనం నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రైతులకు సాంప్రదాయ వ్యవసాయ ఉత్పత్తులతో పాటు గిరిజన ఉత్పత్తులను కూడా నిలువ చేసుకునే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో రైతులు కోపరేటివ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : ఐటీడీఏ పీఓ రోణంకి

విశాలాంధ్ర - హుకుంపేట : పెట్రోల్, గ్యాస్ వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు. స్వచ్ఛత నాణ్యతల పర మాణం పక్కాగా అమలు చేయాలన్నారు. మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్, గ్యాస్ గొడౌన్ లను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. కార్యాలయాల రికార్డులను, క్రయ విక్రయాల నమోదులు, ఆదాయ వ్యయాలను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకులో ఉన్న అదనపు గదిలో జి సిసి ఉత్పత్తులు విక్రయించాలని సూచించారు. మరుగుదొడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. భద్రతా చర్యలుపై ఆరా తీసారు. పెట్రోల్ బంకులో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ గిరిజన సహకా సంస్థ అని బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డిఎం కె.పార్వతమ్మ, తాహశీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపిడిఓ ఆర్.వెంకటరావు, జిసిసి సిబ్బంది చిరంజీవి పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : 75వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి సూచనల మేరకు పెద గంట్యాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ నమో దు కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 75వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి దగ్గరుండి పర్యవేక్షించించారు. ఈ సందర్భములో కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్, 2019 ముందు డిగ్రీ/ డిప్లొమా పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటును నమోదు చేసుకోవాలని,2023 లో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని, విద్యావంతురాలు శ్రీమతి గాడు చిన్ని కుమారి లక్ష్మి గారికి ఓటు చేసి మంచి వ్యక్తిని శాసన మండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

రాజధాని పేరుతో విశాఖలో కబ్జాలకు పాల్పడుతున్న వైకాపా నేతలు

విశాలాంధ్ర - వన్ టౌన్ : ప్రశాంత విశాఖలో వైసీపీ నేతలు అలజడులు సృష్టించి, రాజధాని పేరుతో కబ్జాలకు పాల్పడుతున్నారని జనసేన చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు తెలిపారు. మంగళవారం ఉదయం నగరంలోని పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15న పవన్ కళ్యాణ్ విమా నాశ్రయానికి వచ్చినప్పుడు, కావాలని వీధిలైట్లు ఆపివేసి, పోలీసులు జనసేన నేతలను అదు పులోకి తీసుకోవడాన్ని అందరూ గమనించారన్నారు. పవన్ కళ్యాణ్ విమానాశ్రయానికి నాలుగు గంటలకు చేరితే, అదే సమయంలో ఎఫ్ఐఆర్ బుక్ చేసి జనసేన నేతలను 90 మందిని అదుపులోకి తీసుకొని పలు పోలీస్ స్టేషన్లో మరుసటి రోజు వరకు తిప్పారన్నారు. తర్వాత 307 సెక్షన్ కింద హత్య ప్రయత్నం కేసు నమోదు చేసి జడ్జి దగ్గర హాజరు పరచగా, జడ్జికి జరిగిన విషయాలు వివరించడంతో 306 సెక్షన్ కింద మార్చి రిమాండ్ తరలించారన్నారు. పవన్ కళ్యాణ్ జనవాణి చేపడితే వైసీపీ పునాదులు కదులుతాయని భయపడుతున్నారన్నారు. జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మాట్లాడుతూ ప్రజల గుండెచప్పుడును చోడవరం లోని విద్యార్థి గర్జనలో "పవన్ రావాలి- జగన్ పోవాలి"అని విద్యార్థి విద్యార్థినిలు బయటపెట్టారన్నారు. ఆబాల గోపాలం వంటి పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగతంగా విమర్శించి కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారన్నారు. యువతకు ఉపాధి కల్పించడం, పరిశ్రమలను రప్పించడం చేయాలని, రాజధాని పేరుతో కబ్జాలు చేయడం కాదని వైసీపీకి చురకవేశారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ఓటు హక్కు ద్వారా దశ దిశ యువత మార్చనుందని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నార్త్ ఇంచార్జ్ వసుపులేటి ఉషాకిరణ్ కూడా పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ అడవివరం శాఖా గ్రంథాలయంలో ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవం జరిగింది. పొట్టి శ్రీరాములు జీవితం దేశసేవ త్యాగనిరతినేటి యువతరం నిత్యం స్మరించుకొని ఆంధ్ర రాష్ట్ర ఆత్మ గౌరవం కాపాడాల్సిందిగా 98 వ వార్డ్ కార్పొరేటర్ పిసిని వరహా నరసింహం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం అడవివరం శాఖా గ్రంథాలయంలో అవతరణ దినోత్సవ వేడుకలు ననిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రీడర్స్ ఫోరం అధ్యక్షుడు బి.బి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి పోరాట పటిమకు నిదర్శనమన్నారు. లైబ్రేరి యన్ ఎన్.వి.నరసింహం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది యల్లమ్మ, అవినాష్, శ్రీనివాస్, పాఠకులు భాను, మధు,శంకర్, ఏడుకొండలు, వరలక్ష్మి, వినోద్, పుష్ప నాగరాజు, అడ్వకేట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స కోసం మంత్రి రాజా రూ. 2.లక్షలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పాయకరావుపేట : రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా తన మంచి తనాన్ని మరోసారి చాటు కున్నారు. ఇప్పటికే ఆపదలో ఉన్నవారికి పలు సహాయ సహకారాలు అందించిన మంత్రి రాజా మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన కీర్తి బాబ్జి కుమారుడు లోకేష్ కు రూ.2 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. లోకేష్ గత కొంతకాలంగా తలసేమియా అనే వ్యాధితో బాధపడుతున్నాడు. అతని ఆపరేషన్‌కి పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతుంది. లోకేష్ తల్లిదండ్రులు గతంలో మంత్రి రాజాని కలిసి సహాయం చేయమని కోరారు. ఆపరేషన్ నిమిత్తం బయలుదేరుతున్న వీళ్లను తన కార్యాలయంకు పిలిపించి రూ. 2లక్షలు తన సొంత నిధులు అందజేశారు.

కంటి ఆపరేషన్లకై 64 మంది తరలింపు

విశాలాంధ్ర - కే.కోటపాడు : గత నాలుగు రోజుల క్రిందట విశాఖ వేపగుంట దరి శంకర్ ఫౌండేషన్ స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయగా అందులో 64 మందికి ఆపరేషన్లు అవసరమయ్యాయి. మంగళవారం కే.కోటపాడు పరిసర గ్రామాల కంటి రోగులను శంకర్ ఫౌండేషన్ స్వంత వాహనంలో ఆసుపత్రికి తరలించారు. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించి తిరిగి స్వగ్రామానికి పంపిస్తామని శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బంగారు రాజు, క్యాంపు మేనేజర్ అప్పలరాజులు తెలిపారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

న్యాయ సమీక్షకు విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేత పనుల అంశం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖ పట్నం : ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఈపిడిసిఎల్) పరిధిలోని శ్రీకాకుళం, విజయ నగరం. విశాఖపట్నం, రాజ మహేంద్ర వరం, ఏలూరు సర్కిళ్ల పరిధిలో వ్యవసాయ విద్యుత్తు ఫీడర్లను వేరు చేయడం ద్వారా విద్యుత్ సరఫరా నష్టాల తగ్గింపు, విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి సంబంధించిన పనులకు మరియు విపత్తు సంభవించే ప్రాంతాల్లో యుజి (అండర్ గ్రౌండ్) కేబు లింగ్ పనులకు టెండర్లను పిలవడానికి ముందుగా సంబంధిత డాక్యుమెంట్లను న్యాయ సమీక్షకు పంపినట్లు ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్ డిఎస్ఎస్)లో భాగంగా సంస్థ పరిధిలో అధిక లోడ్ కలిగి వున్న 11 కెవి ఫీడర్లను విభజించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు వ్యవస్థను మెరుగు పరచడం, వ్యవసాయ విద్యుత్తు సర్వీసులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేసేందుకు అవసరమైన మౌలిక సదు పాయాలను అభివృద్ధి చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలకు నిరంతర త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా కోసం ప్రత్యేక ఫీడర్ల ఏర్పాటు పనులకు మరియు విపత్తు సంభ వించే ప్రాంతాల్లో యుజి (అండర్ గ్రౌండ్) కేబులింగ్ పనులకు టెండర్లను ఆహ్వా నించడం జరుగుతోందన్నారు. వీటికి సంబంధించిన పనుల్లో పారదర్శకత కోసం విని యోగదారుల నుంచి సూచనలు, సలహాలు, అభ్యంతరాలను స్వీక రించేం దుకు వీలుగా ఈ డాక్యుమెంట్లను న్యాయ సమీక్షకు పంపినట్లు తెలియజేశారు. ఈ డాక్యు మెంట్లను జ్యుడిషియల్ కమిషన్ అధికారిక వెబ్సైట్ %www.judicialpre-view.ap.gov.in%లో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ అంశంపై ప్రజలు, వినియోగ దారులు తమ సలహాలు, సూచనలు, అభ్యంత రాలను 7 పని దినాల్లోగా జ్యుడిషియల్ కమిషన్ ఈ-మెయిల్ ఐడి %judge-jpp@ap. gov.in% లేదా %apjudicialpreview@gmail.com% నకు పంపించ వచ్చని పేర్కొన్నారు.

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలంలో వరి పంటకు దోమ పోటు ఆశించడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి చిరంజీవి కోరారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామాల్లో వరికి సోకిన తెగుళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక శాతం గ్రామాల్లో దోమ పోటు తెగులు సోకిందని, దీని నివారణకు ప్లాంటోమైసిన్ మందును పిచికారీ చేయాలన్నారు.

విద్యుత్ లైన్ ఏర్పాటు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలంలో తాడపాలలో ఇటీవల కురిసిన నీటి ఉధృతి పెరిగిపోవడంతో కూలిన విద్యుత్ స్తంభాలను తిరిగి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈపిఇపిడిసిఎల్ ఏఈఈ బాలకృష్ణ మాట్లాడుతూ తాడపాల సర్పానది వద్ద విద్యుత్ స్తంభాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

భూ రీ సర్వేకు యాక్షన్‌ప్లాన్ రూపొందించాలి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా చేపట్టే భూ సర్వేను సచివాలయాల వారిగా ఎన్ని రోజుల్లో చేపడతామని పగడ్బందీగా ప్రణాళికను రూపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.సాయిశ్రీనివాస్ రెవెన్యూ అధికారులకు సూచించారు. స్థానిక మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయాల వారిగా ఎన్ని గ్రామాల్లో ఎన్ని ఎకరాలు రెవెన్యూ భూమి ఉంది. ఎన్ని ఎకరాలు ప్రవేట్ భూమి ఉందనే దానిపై సర్వే చేసి ఆ భూమిని రోజుకు ఎన్ని గ్రామాల్లో, ఎన్ని ఎకరాల్లో, రోజుకు ఎన్ని గ్రామాల్లో సర్వే చేపడతామనే దానిపై పక్కగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అవగాహన కల్పించారు. సచివాలయాల వారిగా సచివాలయ సిబ్బంది ,రెవెన్యూ సిబ్బంది కలిసి పక్కగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ షేక్ ముజీబ్, ఎంఆర్ఐలు జి.హరి, జి.కామరాజు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - హుకుంపేట : మండలము పరిధిలో గల 33 సచివాలయం కార్యదర్శుల కు మంగళవారం ఎంపీడీవో ఆఫీసులో స్థానిక జెడ్పీటీసీ, రేగం మత్స్య లింగం, స్థానిక ఎంపిడిఓ రొనంకి వెంకటరావు, ఎంఆర్ఓ,రాజేశ్వరి ల అధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఓటర్లు నమోదు కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు భాగస్వాములై పనిచేయాలని, పంచాయితీ పరిధి లో గల ప్రతీ పట్టబద్రుడు ఓటరు గా చేర్పించాలని వారు కోరారు. ఇప్పటివరకు 708 మాత్రమే ఆన్ లైన్ లో ఓటర్లు గా నమోదు అయ్యారని మిగిలిన అర్హత కలిగిన ప్రతీ ఒక్కరినీ కూడా ఈ నెల 5వ తేదీ ఓటర్లు గా పూర్తి స్థాయి లో చేర్పించి వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటి భాస్కర్ రావు, ఇన్చార్జి ఈవో పీఆర్డి వంతల పరుశురాం ఉన్నారు.

సామ్యూల్ ఏకసభ్య కమిషన్ రద్దు చేయాలి

విశాలాంధ్ర - అరకులోయ : రాజ్యాంగం ద్వారా వచ్చిన రిజర్వేషన్లు ఉపయోగించుకుని సామాజికంగా, ఆర్థికంగా ,రాజకీయంగా అభివృద్ధి చెందిన బోయ వాల్మీకి ,ఒరియా బ్రాహ్మణులైన బెంతో ఒరియాల స్థితిగతులను అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సామ్యూల్ ఏక సభ్య కమిషన్ ను వెంటనే రద్దు చేయాలని ఆదివాసి జేఏసీ సలహాదారుడు కూడా సింహాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇదే అంశంపై 2017 డిసెంబర్ 2న శాసనసభలో తీర్మానం చేసినప్పుడు ప్రధాన ప్రతిపక్షం వ్యతిరేకించిందని ఆయన గుర్తు చేశారు. బోయ వాల్మీకి, బెంతో ఒరియా తెగల జీవన విధానానికి , ఆహార అలవాట్లకు, ఆచార సంప్రదాయాలలో ఆర్థికంగా సామాజిక తదితర స్థితిగతులు పోలిస్తే ఆదివాసీల స్థితిగతులు పూర్తిగా భిన్నమైనవి అని ఆయన చెప్పారు.ప్రభుత్వాలు మారినప్పుడల్లా వేరే కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా కమిషన్లు వేస్తూ ప్రభుత్వ నిర్ణయాలు జరగడం ఆదివాసులకు పెద్ద శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో శాసనసభ తీర్మానం చేసి కేంద్రానికి పంపితే ఆ బిల్లు అశాస్త్రీయమని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి తిప్పి పంపించిందని సింహాద్రి గుర్తు చేశారు. ఈ విషయంపై రాష్ట్రంలో ఉన్న ఆదివాసి ఎంపీలు, ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి వేరే కులాలను ఎస్టీ జాబితాలో చేర్చకుండా అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పాఠశాల విలీనాన్ని వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : మండలంలోని కిల్లోగూడ ఎలిమెంటరీ పాఠశాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేసిన విలీనంను వెంటనే రద్దు చేయాలని ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు హెచ్చరించారు. పాఠశాల విలీనాన్ని నిరసిస్తూ మంగళవారం ఆ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం ఏర్పాటు చేసుకుని చర్చించుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు 71 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారని, మూడు, నాలుగు, ఐదవ తరగతి విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అధికారులు చేర్పించారన్నారు. ప్రస్తుతం ఒకటి రెండవ తరగతిలో 35 మంది విద్యార్థులున్నారన్నారు.అక్కడ విద్యార్థులను చేర్పించడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండిపోతూ డ్రాపౌట్స్ గా మారుతున్నారని చెప్పారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ విధమైన చర్యాల వల్ల విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోతే భవిష్యత్తులో పాఠశాలను ఎత్తివేసే ఆలోచన ఉందని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి ఈ పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరించారు.

ఆశ కార్యకర్తలకు బ్యాగులు పంపిణీ

విశాలాంధ్ర - సీలేరు : జికెవీధి మండలం దారకొండ పి హెచ్‌సి పరిధిలోని ఆశ కార్యకర్తలకు ప్రభుత్వం మంజూరు చేసిన బ్యాగులను మంగళవారం వైద్యాధికారి డికె.హిమబిందు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పిహెచ్‌సి పరిధిలో గల ఆశ కార్యకర్తలతో సమావేశమై గ్రామాల్లో వ్యాధులు పరిస్థితి, ప్రజల యోగక్షేమాలు ఎప్పటికప్పుడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి ఆశ కార్యకర్తలు తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గర్భిణీలను తరచూ ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్య పరీక్షలను చేయించే బాధ్యత ఆశ కార్యకర్తలదేనన్నారు. అలాగే గర్భిణీలకు నెలలు నిండిన తర్వాత ఐదు రోజుల ముందుగానే ఆసుపత్రికి తీసుకురావాలని అవసరమైతే చింతపల్లి ఏరియా ఆసుపత్రికి గర్భిణీల వసతి గృహంలో చేర్పించి సుఖప్రసవానికి కృషి చేయాలని, గ్రామంలో ఏమైనా వ్యాధులు ప్రబలితే వెంటనే రోగులను ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స పొందే విధంగా ఆశ కార్యకర్తలు ప్రోత్సహించాలని వైద్యాధికారి సూచించారు.

జిల్లా స్థాయి క్రీడలకు నక్కపల్లి విద్యార్థులు

విశాలాంధ్ర - నక్కపల్లి : జిల్లా స్థాయి క్రీడల పోటీలకు నక్కపల్లి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు విభాగాలలో అత్యున్నత ప్రతిభని కనబరచి 19 మంది విద్యా ర్థులు ఎంపికైనట్లు హెచ్ఎం రాణి లలిత మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం లలిత రాణి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమానంగా క్రీడాల్లో రాణిం చాలని, తద్వారా శారీరకంగా, మానసిక వికాశాంతో పాటు, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, గెలుపొందిన విద్యార్థులంతా జిల్లా స్థాయి క్రీడాలలో రాణించి, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలన్నారు. విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తున్న పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు రాజును తల్లిదండ్రులు కమిటీ చైర్మన్ కర్రి పద్మ, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పారావు, బాబూజీ, సత్యవతి, యన్‌వియస్ ఆచార్యులు, రమణ, కోచ్ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాల్లో దోమపోటు నివారణకై పలు సూచనలు

విశాలాంధ్ర - యలమంచిలి/రాంబిల్లి : యలమంచిలి సబ్ డివిజన్ లో యలమంచిలి, రాంబిల్లి మండలాల్లో సోమలింగపాలెం, కొత్త పాలెం, కట్టుపాలెం, నారాయణ పురం గ్రామాల్లో ఉన్న వరిపొలాల్లో ఉధృతంగా వున్న సుడిధోమను పరిశీలించుటకు ఏరువాక కేంద్రం నుండి శాస్త్రవేత డా.వి.బి.ప్రదీప్ కుమార్, జిల్లా వనరుల కేంద్రం నుండి వి.విజేత సందర్శించారు, ధోమపోటు విపరీతంగా వున్నదని వాటి నివారణకి పైమెట్రోజిన్ రసాయనంను ఎకరానికి 120గ్రా లేదా డినిట్రోఫ్యూరాన్ 80 గ్రా.లేదా బుప్రోఫ్యుసిన్ 320 గ్రా. 200లీటర్ల నీటిలో కలిపి దుబ్బు తడిచేలా పిచికారి చేయాలన్నారు. పొలాన్ని ఆరబెట్టి పిచికారి చేయాలని, బయో కెమికల్స్ వాడరాదని, వ్యవసాయాధి కారులను సంప్రదించి పిచికారి చేయవలెనని తెలిపారు.

మండల ప్రత్యేక అధికారి ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండల ప్రత్యేక అధికారి లచ్చన్న పట్టణంలోని ప్రభుత్వ పాఠ శాలలను, వసతి గృహాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి లేకపోవడంపై సిబ్బందిని ప్రశ్నించారు. నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి కే ఎస్ గాంధీ ఉన్నారు.

3 నుంచి భగవద్గీత 8వ అధ్యాయం పై ప్రవచనాలు

విశాలాంధ్ర- విశాఖ సిటీ : ఈ నెల 3వ తేది నుంచి 6వ తేదీ వరకు ప్రతి రోజు సా సాయంత్రం 6.30 నుంచి 7.45 వరకు భగవద్గీతలోని 8వ అధ్యాయం (అక్షర పరబ్రహ్మ యోగం) పై శ్రీ స్వామి పార్థ సారధి గారి శిష్యురాలైన శ్రీమతి సుషీలా జీ ద్వారా ప్రవచనములు చెప్పబడునని వేదాంత ఇన్స్టిట్యూట్ ట్రస్టీ యస్.వి. సత్యనారాయణ తెలిపారు. వీజెఎఫ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రవచనములు వినుటకు Website:www.vedantavisakhapatnam.org (డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ వేదాంత విశాఖపట్నం డాట్ ఓఆర్ జీ) వెబ్ సైట్ ద్వారా ఉచితముగా రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చున్నారు. వేదాంత ఇనిస్టి ట్యూట్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సదవకాశమును ప్రజలందరూ వినియోగించు కోవాలన్నారు. వేదాంత ఇన్స్టిట్యూట్ మరిన్ని వివరములకు సెల్ 9948150911 కి సంప్రదించవలసిందిగా కోరారు.

ఐపీఏ వాడకానికి ఐపీ సర్టిఫికేట్ తప్పనిసరి

విశాలాంధ్ర - విశాఖపట్నం : దిగుమతి చేసుకున్న ఐపీఏ వాడకం ప్రమాదాలతో నిండి ఉన్నందున కేంద్ర ప్రభుత్వం ఫార్మా అప్లికేషన్‌లలో ఉపయోగపడే ఐసోప్రొపైల్ ఆల్కహాల్స్ (ఐపీఏ) కోసం ఇండియన్ ఫార్మాకోఫియా (ఐపి) తప్పనిసరి చేయాలి. అన్ని ఫార్మా తయారీదారులు ఫార్మాకోపియల్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ద్రావకాలను తయారీదారుల నుండి నేరుగా సేకరించాలని సర్క్యులర్‌లు పేర్కొంటున్నాయి. చర్యలకు ఇప్పుడు హామీ ఇవ్వబడినప్పటికీ ఒక చురుకైన విధానం అటువంటి సంఘటనను నిరోధించి ఇవ్వబడి నప్పటికీ ఉండేది. ఐసోప్రొపైల్ ఆల్కహాల్ అనేది బహుళ ఔషదాలకు కీలకమైన ద్రావకం, ఇది కాలుష్యం, ఆరోగ్యానికి హాని కలిగించే ప్రమాదాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల తక్షణ శ్రద్ధ అవసరం అని మహారాష్ట్ర రిటైర్డ్ కమిషనర్ వికాస్ బియాని అన్నారు. అరబిందో ఫార్మా, అలెంబిక్ ఫార్మా, సిప్లా, డాక్టర్ రెడ్డీస్ లేబరోటరీస్ వంటి భారతీయ ఫార్మాస్యూటికల్ కంపెనీలు పెద్ద చైనీస్ మార్కెట్‌ను ఉపయోగించుకోవాలని యోచిస్తున్నట్లయితే, ఔషదాల ఉత్పత్తికి అవసరమైన అన్ని పదార్థాలు, ఏపీఐలు ఇంటర్మీడియట్‌లు, ఎక్సి పియెంట్‌లు వంటి సంబంధిత పదార్థాలను తప్పనిసరిగా సీఎఫ్‌డీఏ ఆమోదించాలి. ఫార్మా పరిశ్రమ ఐపీఏతో సహా దిగుమతి చేసుకున్న ఎక్సిపియెంట్లు, ద్రావకాల వినియోగాన్ని అరికట్టడానికి భారత ప్రభుత్వం ఇంకా కఠినమైన నిబంధనలను విధించలేదు. భారతీయ వినియోగదారుల ఆరోగ్యాన్ని అలాగే భారతీయ ఫార్మా పరిశ్రమ స్థాయిని దృష్టిలో ఉంచుకొని, ఫార్మాలో ఇండియన్ ఫార్మకొఫియా సర్టిఫికేషన్‌తో కూడిన వినియోగాన్ని తప్పనిసరి చేయడం చాలా కీలకం.

టైక్వాండో పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ

విశాలాంధ్ర - యలమంచిలి : విశాఖపట్నం భారతీయ విద్యా భావనస్ సంస్థ ఆధ్వర్యంలో గత నెల 30న జరిగిన జిల్లా స్థాయి టైక్వాండ పోటీల్లో యలమంచిలి క్రీడాకారులకు నాలుగు బంగారు పతకాలు, ఏడు రజిత పతకాలు సాధించినట్లు మంగళవారం నాడు జిల్లా టైక్వాండో కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. బాలుర విభాగంలో ఆర్.విష్ణు వర్ధన్, వి. నంద కృష్ణ, నగిరెడ్డి మోహిత్ బంగారు పతకాలు సాధించగా, పి. చైతన్య, పి.యశ్వంత్, ఎస్. సిద్ధార్థ, బి. జ్ఞాన కుశాన్, ఎస్. లీలావర్ధన్ రజిత పతకాలు సాధించగా, ఎం. ఆశ్రిత్, జి. హేమవంత్ కాంస్య పథకాలు సాధించారు.

మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు

విశాలాంధ్ర - నాతవరం : పిహెచ్‌సిల ద్వారా మెరుగైన వైద్యం సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ ఎ.హేమంత్ తెలిపారు. మంగళవారం మంగళవారం నాతవరం, గునుపూడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేసి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్స్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామానికి వెళ్లి వైద్యం అందించడానికి వైద్యులు సిద్ధంగా ఉన్నార న్నారు. జిల్లాలో ఏడు పిహెచ్‌సిలకు కొత్త భవనాలు మంజూరయ్యాయన్నారు. అందులో మూడు నాతవరం, పాయకరావుపేట, చోడవరం పిహెచ్‌సి భవనాలు పూర్తయ్యాయని, వీటిని త్వరలో ప్రారంభిస్తామన్నారు. అలాగే మిగిలిన నాలుగు పిహెచ్‌సి భవనాలు వచ్చే ఏడాది కల్లా పూర్తవుతాయన్నారు. జిల్లాలో 375 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు మంజూరు కాగా అందులో 40 పూర్తిగా నిర్మాణం జరిగాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో 60 రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాజేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్ జి.రమణబాబు, సీసీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అమర జీవి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళి

విశాలాంధ్ర - పాడేరు : సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటిడి ఏ ప్రాంగణంలో ఐటిడి ఏపి ఓ రోణంకి గోపాల క్రిష్ణ జాతీయ జెండాను ఆవి ష్కరించారు.అనంతరం సమావేశ మందిరంలో అమర జీవి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసి అమరుడయ్యారన్నారు.రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన ఆయన ఆశయాలు ఆదర్శనీయమన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 54 రోజులు అమరుడయ్యారన్నారు.ఆయన తాగనిరితిని నిరాహార దీక్ష చేసి ఆదర్శంగా తీసుకుని రాష్ట్రాభివృద్ధికి పాటు పడదామని అన్నారు. ఏజెన్సీ వాసులకు రాష్ట్ర అవతర దినోత్సవం శుభాకాంక్షలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలోఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులవిఎస్ ప్రభాకరరావు, ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈడివి ఆర్ ఎం రాజు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కొండలరావు, పరిపాలనాధికారి హేమలత, ఐటిడిఏ, వెలుగు, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

దారాలమ్మ ఆలయంలో దోపిడీ దొంగల కోసం అన్వేషణ

విశాలాంధ్ర - సీలేరు : జికెవీధి మండలం దారకొండ శ్రీ దారాలమ్మ ఆలయంలో చోరీకి పాల్పడిన దోపిడి దొంగల కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నామని జికెవీధి సిఐ జి.అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విశాఖ మన్యంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న దారాలమ్మ ఆలయంలో గత నెల 26 అర్ధరాత్రి దోపిడీ దొంగలు బంగారం, నగదు అపహరించకపోయిన సంఘటనపై విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి ఏఎస్పీ శివకిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలుగా ఏర్పడి దొంగల ఆచూకీ కోసం అణువణున గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మంగళవారం దారకొండ గ్రామంలో గ్రామస్తులతో సమావేశం దొంగతనంపై ఆరా తీశామని, ఈ నేపథ్యంలోనే పెట్రాయి, గుమ్మరేవులు తదితర ప్రాంతాల్లో చోరీపై అనుమానితులను ప్రశ్నిస్తూ కుపిలాగుతున్నామన్నారు. దోపిడీ దొంగలు ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు మల్కన్‌గిరి జిల్లా పొరుగు రాష్ట్ర తెలంగాణలో భద్రాచలం తదితర ప్రదేశాల గాలింపు చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు

పట్టభద్రుల ఓటు నమోదుపై ఆర్డీవో సమీక్ష

విశాలాంధ్ర - నర్సీపట్నం : పట్టభద్రుల ఓటు నమోదు హక్కు ప్రక్రియపై నర్సీపట్నం ఆర్డీవో భవానీశంకర్ మంగళవారం డివిజన్ పరిధిలో గల తహశీల్దార్లు, ఎంపిడి ఒలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటు హక్కు నమోదుకు కేవలం వారం రోజులు గడువు మాత్రమే ఉండటంతో నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. డివిజన్ పరిధిలో కనీసం 100 శాతం లక్ష్యంగా పెట్టుకొని సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు.

వార్డులలో మున్సిపల్ కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర - యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డులోని వార్డులో మంగళవారం నాడు మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి పర్యటించారు.ఈ సందర్భంగా నీటి సరఫరా,పారిశుద్ధ్యం నిర్వహణ పై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీరభద్ర స్వామి గుడి దగ్గర నుండి వేణుగోపాల స్వామి గుడి వరకు, రామచంద్రమ్మ కొండ పక్క నుండి, దిమిలి రోడ్డులో ఉన్నటువంటి వీధులలో పూర్తిగా పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వీరయ్య, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, మున్సిపల్ ఆర్వో జి.నీలిమ వార్డు కౌన్సిలర్ శ్రీను, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లు సహకరించాలి

విశాలాంధ్ర - రావికమతం : ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లు సహకరించాలని కొత్తకోట ఎస్ఐ విభూ షణ రావు అన్నారు. మంగళ వారం కొత్తకోట శ్రీ శాంతి ఆటో యూనియన్ సభ్యులతో ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలతో సతమత మవుతున్న నిరు ద్యోగ యువత ఆటో డ్రైవర్లుగా ఉపాధి పొందేందుకు ఈ మార్గాన్ని ఎంచుకోవడం అభినంద నియమని హర్షం వ్యక్తం చేశారు.అయితే ఎంచుకున్న మార్గాన్నే దైవం గా భావించాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు డ్రైవర్లు సహకరిం చాలని, మద్యానికి బానిసలు కావద్దని మీపై ఆధా రపడిన కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని మెలగాలని ఎస్ఐ పేర్కొన్నారు. అంతే కాకుండా అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అక్రమ గంజాయి, నాటు సారాయి రవా ణాకు దూరంగా ఉండాలన్నారు. అలాగే ప్రయాణికులు పట్ల గౌరవం ప్రదర్శిం చాలన్నారు. ఆటోలకు సంబం ధించి రికార్డులు కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ఆటో డ్రైవర్లు తో కార్తీక మాస సమారాధన సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష కార్యద ర్శులు బుల్లిబాబు, నాగు, సత్తిబాబు, శేఖర్, చిరం జీవి, నాయుడు, పెంటయ్య, వెంకట్ రాజు తదిత రులు పాల్గొన్నారు.

పశువులకు లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

విశాలాంధ్ర - చీడికాడ : పశువులకు లంపి స్కిన్ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టినాయుడు అన్నారు. మండలంలోని జైతవరం తురువోలు గ్రామాలలో రైతుభరోసా కేంద్రాలను ఆయన పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈప్పటికీ 3770 పశు వులకు టీకాలు వేసా మన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - నర్సీపట్నం : ప్రతి సంవత్సరం నవంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని శ్రీవాసవి కళ్యాణ మండప సంఘం, వాసవి ఆయుష్మాన్ క్లబ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్‌ఘాట్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం వాసవి కళ్యాణ మండప సంఘంలో గల పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు కూడా పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యనిర్వాహక సభ్యులు, ఎన్నారై వాసవి అసోసియేషన్ కన్వీనర్ వెలగా నారాయణరావు, కళ్యాణ మండప సంఘం అధ్యక్షులు జాలుమూరి బంగారురాజు, వాసవి ఆయుష్మాన్ క్లబ్ అధ్యక్షుడు కుసు మంచి వెంకటకృష్ణ, వాసవి టెంపుల్ ట్రస్ట్ తరపున పూసరల సోమేశ్వరరావు, వూడా రాము, గ్రంధి వెంకటకృష్ణ, వాసవి క్లబ్ కార్యదర్శి పెనుగొండ రమేష్, పచ్చిగోళ్ళ నారాయణరావు, కడిమిశెట్టి రమణాజీ, వాసవి వనిత క్లబ్ ప్రతినిధులు దేవత అరుణ, పద్మనాభుని రాజేశ్వరి మరియు ఇతర సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

మల్కాపురం : ఆంధ్రప్రదేశ్ అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం వృధా కాకూడదని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.వి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్ర అవతరణ దినోత్సవ సదస్సులో ఆమె ముఖ్యవక్తగా మాట్లా డుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు ఎంతో కృషి చేశాడని ఆమె అన్నారు. 58 రోజులు నిరాహార దీక్ష చేసి 1952లో డిసెంబర్ 15న ఆయన మర ణించారని, ఆయన త్యాగానికి ఫలితంగా 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. అనంతరం శాశ్వత ప్రాతిపదికన 1956లో నవంబర్ 1న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అధి కారికంగా ఏర్పడిందని, అనంతరం అనేక రాష్ట్రాలు ఏర్పడ్డా యని అన్నారు. సదస్సులో భాగంగా వాంఛూ కమిటీ నివేదికను గురించి ఆమె వివరించారు. అనంతరం పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రపై వలంటీర్లు మాట్లాడారు.

శాంతియుతంగా పోరాడి సమస్యలు పరిష్కరించుకుందాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - యలమంచిలి/రాంబిల్లి : గత రెండు రోజులుగా కొనసాగుతున్న నేవి నిర్వాసితుల సమస్యలపై నిర్వాసిత గ్రామాల ప్రజలు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో నియోజకవర్గ శాసన సభ్యులు యూ.వి రమణ మూర్తి రాజు(కన్నబాబు) మంగళవారం నాడు వాడనర్సా పురం నేవి గేట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాసితులతో మాట్లాడుతూ 2005లో నేవి ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారని నాటి నుండి సమస్యలపై నిర్వాసితులు ఆందో ళనలు చేస్తున్నప్పటికి పరిష్కారాలు అయితే అంతంత మాత్రంగానే జరుగుతున్నా యన్నారు.నేవి నిర్వాసితులు 13 డిమాండ్లను మినిట్స్ రూపంలో పొందుపరిచి అధికారులకు తెలియజేసినా ఇప్పటివరకు వాళ్ళు పట్టించుకోలేదన్నారు. సమస్యలపై చేస్తున్న నిర్వా సితులు చేస్తున్న ఆందోళనలకు తాను సంపూర్ణ మద్దతునిస్తున్నానని అయితే ఇలా ఆందోళన చేసేకన్నా మీ నిర్వా సిత గ్రామాల పెద్దలంతా చర్చించుకుని కలిసి వస్తే కలెక్టర్ సమక్షంలో నేవి అధికారులతో చర్చించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటుగా మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, జెడ్పీటీసీ నాగరాజు, మండల మాజీ కన్వీనర్ శ్రీనుబాబు తదితరులున్నారు.

జికేవీధి మండల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలంలో నెలకొన్న ప్రధాన సమ స్యలను ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు మత్స్యరాస వెంకటలక్ష్మి వెల్ల డించారు. జీకేవీధి మండలం దారా లమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించు కున్నారు. అనంతరం ఇటీవల జరిగిన అమ్మవారి ఆలయంలో చోరీపై ఆలయ పూజారి నారాయణమూర్తిని అడిగి ఆరా తీశారు. అనంతరం సీలేరు ఏపీ జెన్‌కో గెస్ట్ హౌస్‌కు చేరుకొని స్థానిక ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, వైసిపి గౌరవ అధ్యక్షులు కృష్ణమూర్తిలతో సమావేశ మయ్యారు. గ్రామంలో లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ పథకాలు పలు సమస్యలపై అడిగి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ జీకేవీధి మండలంలో ఉన్న సమస్యలను స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ద్వారా తెలుసు కొని వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ముఖ్య మంత్రి జగన్ మోహ న్‌రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్రలో ప్రజలకు ఏవైతే హామీలు ఇచ్చారో తూచా తప్పకుండా అమలు చేస్తూ రైతు భరోసా, విద్యాదీవన, అమ్మ ఒడి తదితర పథకాలు అర్హులైన లబ్ధి దారులకు అందజేసి వారి మన్ననలు పొందు తున్నారని సంతోషాన్ని వ్యక్త పరిచారు. విజయనగరం, పార్వతీ పురంలో మహిళా గిరిజన యూని వర్సిటీలని మంజూరు చేసి మహిళల కళ్ళల్లో సంతోషాన్ని చూడగు న్నారన్నారు. సీలేరు నుంచి ఆర్వీనగర్ వరకు రహదారి అస్తవ్యస్తం ఉందని, సీలేరు నైట్ హాల్ట్ బస్ సర్వీస్ పునరుద్ధరించడానికి కృషి చేయాలని విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దామనాపల్లి ఎంపిటిసి కొర్రా భీమారావు, జి.మాడుగుల, చింతపల్లి మాజీ ఎంపిటిసిలు వెంకట గంగరాము, బుసర కృష్ణ, సలబము సర్పంచ్ హనుమంతరావు, జర్ల మాజీ సర్పంచ్ కడప విజయ్ కుమారి, జీకే వీధి మండల కన్వీనర్ గొర్లె కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.